చేవెళ్లలో ఆరు గ్యారెంటీల అమలు బాధ్యత నాదే

● కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి

మొయినాబాద్ రూరల్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను చేవెళ్లలో అమలుచేసే బాధ్యత తనదని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి భీంభరత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అజీజ్‌నగర్, హిమాయత్‌నగర్ గ్రామాల్లో సోమవారం రోడ్డుషో నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రూ. 2 లక్షల రుణమాఫీ ఖచ్చితంగా చేస్తుందని చెప్పారు. తెలంగాణలో మాదిరిగానే దేశంలో అత్యధిక సీట్లు సాధించి రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. బీజేపీ నాయకులు అభివృద్ధి గురించి కాకుండా మతం, కులం ప్రతిపాదికన ప్రజలను వేరు చేసి ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాను స్థానికంగా క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకున్నానని.. తనన ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవచేస్తానని చెప్పారు. అనంతరం పెద్దమంగళారం గ్రామంలో, మొయినాబాద్ మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి రంజిత్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని తనను గెలిపిస్తే చేవెళ్లను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరిసతీష్, ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాబాద్ దర్శన్, మండల పార్టీ అధ్యక్షుడు తమ్మలి మాణెయ్య, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హిమాయత్‌నగర్‌లో నిర్వహించిన రోడ్డుషోలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి

చేవెళ్లలో కాంగ్రెస్‌దే గెలుపు: పారిజాత

సరూర్‌నగర్: చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, తమ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలువనున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాతానర్సింహారెడ్డి అన్నారు. సోమవారం అల్మాస్‌గూడలోని చప్పిడి అడివిరెడ్డి గార్డెన్స్‌లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నేతల సమావేశం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు కార్తీక్‌తో పాటు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పి.గణేశ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలి: భాస్కర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని రామకృష్ణాపురం డివిజన్‌లో మంగళవారం జరుగనున్న సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆర్‌కేపురంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడిగా రంజిత్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలుగా మనపై ఉందన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఎన్‌టీఆర్‌నగర్‌లో జరుగనున్న సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, తలాటి రమేష్, జ్ఞానేశ్వర్‌యాదవ్, యాదవరెడ్డి పాల్గొన్నారు.


మిరియాల రాఘవరావుకు పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

పీజేఆర్‌నగర్‌లో రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

హైదర్‌నగర్: గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ప్రచారం చేశారు. ఓటర్లను కలిసి కరపత్రాలు అందించి కాంగ్రెస్‌కు ఓట్లువేసి రంజిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, సీహెచ్ భాస్కర్, పాండుగౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

చందానగర్ : శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మిరియాల రాఘవరావు, ఆయన తనయుడు ప్రీతం చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం సీఎం రేవంతర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రాజేంద్రనగర్ సర్కిల్‌లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

రాజేంద్రనగర్: చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. సోమవారం రాజేంద్రనగర్, బుద్వేల్, మాణిక్యమ్మకాలనీ, లక్ష్మీగూడ వాంబే కాలనీ, గణేశ్‌నగర్, మైలార్‌దేవుపల్లి ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు సానెం శ్రీనివాస్‌గౌడ్, బాల్‌రాజ్ సమక్షంలో వేర్వేరుగా ప్రచారం చేశారు.

రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

పహాడిషరీఫ్: చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని జల్‌పల్లి మున్సిపల్ వైస్‌చైర్మన్ పర్హాన యూసుఫ్ పటేల్ కోరారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షాహిన్‌నగర్‌లో గడపగడపకూ పాదయాత్ర చేస్తూ రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



సంతోష్‌నగర్‌లో కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

సంతోష్‌నగర్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని సంతోష్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి సంతోష్‌నగర్ పోలీసులు సీఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఆదివారం స్టేషన్ పరిధిలోని మెయిన్‌బాగ్, రియాసత్‌నగర్, లక్కీస్పాట్, కళొంధర్‌నగర్, లక్కీహోటల్, పిసల్‌బండ, డీఎమ్ఆర్ఎల్ ఎక్స్‌రోడ్, ఆర్ఎన్‌కాలనీ, భారతరత్నకాలనీ తదితర ప్రాంతాల్లో పోలీసులు దారి పొడవునా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో సంతోష్‌నగర్ ఇన్‌స్పెక్టర్ రఘువీర్‌రెడ్డి, సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ స్టాన్లీ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో భారీ మెజార్టీతో గెలిపించండి

● బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

వనస్థలిపురం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో చంద్రపురికాలనీ సీనియర్ సిటిజన్ బిల్డింగ్‌లో కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీజేపీ అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, నాయకులు కొత్త రవీందర్‌గౌడ్, పలు కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజేందర్ గెలుపునకు కృషి చేయాలి: లచ్చిరెడ్డి

మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపునకు డివిజన్‌లోని బీజేపీ శ్రేణులు కృషి చేయాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. సోమవారం డివిజన్‌లోని పలు కాలనీల్లో కార్పొరేటర్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి బీజేపీ సర్కార్ చర్యలు

ఘట్‌కేసర్ రూరల్: కేంద్రంలోని బీజేపీ సర్కార్ అన్ని వర్గాల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుందని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తెలిపారు. మండలంలోని కచవానిసింగారం, సుప్రభాత్‌టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డి తన అనుచరులతో కలిసి ఈటల రాజేందర్ సమక్షం లో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ మోదీ గ్యారెంటీతో దేశంలో బీజేపీకి 400 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమం లో ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, ప్రధానకార్యదర్శి ప్రభంజన్‌గౌడ్, కౌన్సలర్ గొంగళ్ళ మహేష్, నాయకులు అచ్చిని నర్సింహ, బసవ రాజుగౌడ్, శివరాజ్‌గౌడ్, సురేష్, శంకర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.


కాచవానిసింగారం మాజీ సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఈటల రాజేందర్

బీజేపీతోనే అభివృద్ధి

మౌలాలి: బీజేపీతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం మల్కాజిగిరికి చెం దిన టీడీపీ నాయకులు, అడ్వకేట్ సుధీర్, ఫోరమ్ ఫర్ బెటర్ మల్కాజిగిరి ఉపాధ్యక్షుడు రాకేష్ తదితరులు ఈటల సమక్షంలో పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. మోహన్‌యాదవ్, భాను, కృష్ణ, శ్రీలతరెడ్డి, దీప్తి, సంధ్య, వేణు, మహేష్ యాదవ్, రాజశేఖర్, మహేందర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఈటల రాజేందర్

● మౌలాలి డివిజన్‌లోని అక్షిత అపార్ట్‌మెంట్‌లో కార్పొరేటర్ గున్నాల సునీతయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున విచ్చేసి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వాసుదేవరావు, డివిజన్ అధ్యక్షుడు సాయిబాబు, లింగరావు, మురళీకృష్ణ, జగదీష్‌యాదవ్ పాల్గొన్నారు.

ఈటలకు మద్దతుగా ప్రచారం

పేట్‌బషీరాబాద్: మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా జీడి మెట్ల డివిజన్‌లో బీజేపీ నాయకులు ప్రచారంలో జోరు పెంచారు. డివిజన్‌లోని వేంకటేశ్వరకాలనీ ఈస్ట్, వేంకటేశ్వరకాలనీ వెస్ట్, న్యూ వివేకానందానగర్‌ల్లో ఇంటింటా ప్రచారాన్ని మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్‌సింహారెడ్డి కార్యకర్తలతో నిర్వహించారు. వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ఉమాపతి, బాలరాజ్, ప్రసాద్‌శర్మ, రవీందర్, శ్రావణ్ పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వలి ఉల్లా సమీర్, పక్కన టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు చెకొలేకర్ శ్రీనివాస్, బొల్లు కిషన్

కాంగ్రెస్‌తోనే పాతబస్తీలో అన్ని రకాల అభివృద్ధి

● హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి వలీ ఉల్లా సమీర్

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ పాతబస్తీలో అన్ని రకాల అభివృద్ధి పనులు చేపడుతుందని హైదరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వలీ ఉల్లా సమీర్ అన్నారు. సోమవారం ఆజంపుర డివిజన్‌లోని కమల్‌నగర్, ముసానగర్ బస్తీలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు చెకొలేకర్ శ్రీనివాస్, బొల్లు కిషన్, డివిజన్ల అధ్యక్షులు రాహుల్‌సింగ్, లింగాల శ్రీనివాస్‌గౌడ్, షకీల్, మహేశ్, చక్రపాణిలతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి కాంగ్రెస్‌కి ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కొత్తపేట, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): కొత్తపేట సత్యానగర్ కాలనీలోని హరిహర క్షేత్రం ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యా యి. హరిహర క్షేత్రంలోని పర్వతవర్ధినీ సమేత చంద్రమౌళీశ్వర, గోదాసమేత పద్మావతీ వేంకటేశ్వరస్వామి, గణపతిస్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, ప్రసన్నాంజనేయస్వామి వార్ల ఆలయాల్లో ప్రత్యేక బ్రహ్మోత్సవ పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు మే 3వ తేదీ వరకు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

వైభవంగా తిరుకల్యాణ మహోత్సవం

ఎల్‌బీనగర్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): లింగోజిగూడ డివిజన్ పరిధిలోని గ్రీన్‌పార్క్‌కాలనీలోని పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా శ్రీవారి తిరు కల్యాణ మహోత్సవం సోమవారం అగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, చైతన్యస్వామి వేందమంత్రోచ్చరణల నడుమ తిరుకల్యాణం నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొంగర జగన్‌రెడ్డి ఇంటి నుంచి మంగళవాయిద్యాల మధ్య తలంబ్రాలను ఆలయ ప్రాంగణం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, వైస్‌చైర్మన్ బాల్‌రెడ్డి, చీదెళ్ల అరుణ నరసింహారావు, నాగబండి శ్యామల రాములు గుప్తా, తాడిపర్తి లక్ష్మీచంద్రగుప్తా, కాలనీ ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, కోశాధికారి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రగుప్తా, అంజయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, జనార్దన్ యాదవ్, రవీందర్‌రెడ్డి, బ్రహ్మచారి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ హైదరాబాద్-2 డిపో నుంచి నడిచే బస్సు సర్వీసులకు సంబంధించి ప్రయాణికుల నుంచి అవసరమైన సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు మంగళవారం సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఎం కృష్ణమూర్తి తెలిపారు. ఉద్గీర్, బీచ్‌కుంద, జూకల్, కొల్హాపూర్, విజయవాడ, బైలడిల్లా, జగదళ్‌పూర్, బెంగళూరు, తొర్రూర్ వెళ్లే బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలందించేందుకు నేరుగా డీఎంతో మాట్లాడేందుకు వీలుగా ఈ డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. 9959226249 ద్వారా ప్రయాణికులు సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు, రేపు మలక్‌పేటలో పీవో, ఏపీవోలకు శిక్షణ

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే మలక్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ రోజున విధులను నిర్వర్తించనున్న పీవో, ఏపీవోలకు మంగళ, బుధవారాల్లో రెండో విడత శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు మలక్‌పేట ఏఆర్‌వో రాజేష్‌కుమార్, నోడల్ అధికారి యుగేంధర్‌రెడ్డి తెలిపారు. మలక్‌పేట ముంతాజ్ కళాశాలలో జరగనున్న ఈ శిక్షణ కార్యక్రమంలో మంగళవారం 350 మంది పీవోలు, ఏపీవోలకు, బుధవారం మరో 366 మంది పీవోలు, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు వారు వివరించారు.

మే 7, 8వ తేదీల్లో పోలింగ్ సిబ్బందికి..

మలక్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ రోజున పోలింగ్ బూత్‌లలో విధులను నిర్వహించబోయే పోలింగ్ సిబ్బందికి మే 7, 8వ తేదీల్లో మలక్‌పేట ముంతాజ్ కళాశాలలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు వివరించారు. ఇందులో దాదాపు 716 మంది పోలింగ్ సిబ్బంది శిక్షణ పొందనున్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ

హయత్‌నగర్: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూర్, తొర్రూర్ గ్రామాల్లో సోమవారం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, పలువురు బీఎల్‌ఓలతో కలిసి ప్రజలకు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. అయన మాట్లాడుతూ ఓటర్లందరు తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని కోరారు.

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

● మధుయాష్కీగౌడ్

చంపాపేట, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఎన్నికల కోడ్ ముగియగానే కాలనీలు, బస్తీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయనున్నట్లు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. హస్తినాపురం డివిజన్‌లోని నందనవనం, అగ్రికల్చర్‌కాలనీలో సోమవారం మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డితో కలిసి మధుయాష్కీగౌడ్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ హస్తంగుర్తుకు ఓట్లేసి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సునీ తామహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే కాలనీలు, బస్తీలు అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు సుజాతనాయక్, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి, నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మంజులారెడ్డి, బుడ్డ సత్యనారాయణ, కృష్ణ, రాజుగౌడ్ పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో మధుయాష్కీగౌడ్, ఎంపీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి

అమ్మవారి గుడి హుండీలో డబ్బులు చోరీ

కొత్తపేట, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఎల్‌బీనగర్ పీఎస్ పరిధిలోని రంగారెడ్డి జిల్లా కోర్టుల ఆవరణలోని అమ్మవారిగుడి హుండీ తాళం పగులగొట్టి గుర్తు తెలియని దుండగులు డబ్బులు ఎత్తుకెళ్లారు. పోలీసుల కథనం ప్రకారం ఎన్ కళావతి రంగారెడ్డి జిల్లా కోర్టుల ఆవరణ స్వీపర్‌గా పనిచేస్తుంది. సోమవారం ఉదయం న్యాయ సేవాసదన్ భవనం పక్కన ఉన్న అమ్మవారి గుడి వద్ద ఊడ్చేందుకు వెళ్లింది. గుడి ముందు హుండీ తెరచి ఉండడం, పక్కన విరిగిన తాళం పడి ఉండడం గమనించింది. వెంటనే ఆమె కోర్టుల చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.శోభకు సమాచారం ఇచ్చింది. చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.శోభ ఫిర్యాదు మేరకు ఎల్‌బీనగర్ ఏసీపీ ఏకృష్ణయ్య క్రైమ్ టీం, క్లూస్ టీం ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పరిసరాల్లో గల సీసీ కెమెరాల ఫుటేజీ సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపీగా గెలిపించాలి

● లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజనీరెడ్డి

ఏఎస్‌రావునగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం డివిజన్ పరిధిలోని జైజవాన్ కాలనీలో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజనీరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరిషా సోమశేఖర్‌రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్న ఆమె మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, షేర్ మణెమ్మ, ఎస్ఏ రహీం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం : బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా సోమవారం చర్లపల్లి డివిజన్ శివసాయినగర్, లక్ష్మీనరసింహ కాలనీలో ఆయన మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యతో పాటు ఉద్యమ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులతో కలిసి విస్తృత ప్రచారం చేశారు.

లక్ష్మారెడ్డి కూతురు ప్రచారం

కూకట్‌పల్లి : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి, దేవీనగర్, కేరళకాలనీ, దయార్‌గూడ ప్రాంతాల్లో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కూతురు మౌనిక ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు ప్రజలు సహకరించాలని కోరారు. ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, ప్రభాకర్, కాలనీవాసులు, బస్తీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ఏఎస్‌రావునగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న రాగిడి రజనీ లక్ష్మారెడ్డి తదితరులు

బాలాజీనగర్‌లో..

బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీకాలనీలో కార్పొరేటర్ శిరీష ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె మౌనిక పాల్గొన్నారు. కాలనీలోని ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌గౌడ్, వెంకటేష్‌చౌదరి, అనితాశ్రీపాద, అరుణశెట్టి, పవన్‌కుమార్, తిరుపతిరావు, మోసెస్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేతలు

వనస్థలిపురం, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారని మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఎల్‌బీనగర్ పార్టీ నాయకుడు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ప్రమీలతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు సునీతామహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమె వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న, శాలిని, కత్తుల రాంబాబు, జోగు రాములు పాల్గొన్నారు.

బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, బీఆర్ఎస్ నేత..

చంపాపేట: రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, చంపాపేట డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నేత ఓరుగంటి వెంకటేశంగౌడ్ సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఓరుగంటి వెంకటేశంగౌడ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్‌లో చేరినవారిలో వెంకట్, సంతోష్, చలం ఉన్నారు.

అల్మాస్‌గూడ బీఆర్ఎస్ నేత 'ఏనుగు'

సరూర్‌నగర్: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 5వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, ఆర్య విద్యా సంస్థల అధినేత ఏనుగు తిరుమల్‌రెడ్డి కారు దిగి హస్తం గూటికి చేరారు. సోమవారం డివిజన్ పరిధిలోని వినాయకహిల్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి తదితరుల సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా తీగల మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలు దక్కించుకుని సత్తా చాటుతుందని అన్నారు. చల్లా, చిగిరింత మాట్లాడుతూ చేవెళ్లలో రంజిత్‌రెడ్డి విజ యం తథ్యమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బడంగ్‌పేట్ శాఖ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చప్పిడి సంతోష్‌రెడ్డి, కుంచె నాగేందర్‌గౌడ్, నవారు మల్లారెడ్డి, రమేశ్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, వినోద్‌నాయక్, రాకేశ్ పాల్గొన్నారు.

సాలార్‌జంగ్ మ్యూజియంలో సమ్మర్ ఆర్ట్ క్యాంపు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): సాలార్‌జంగ్ మ్యూజియంలో మే 14నుంచి 28 వరకు సమ్మర్ ఆర్ట్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ క్యాంప్‌లో 8 నుంచి 15 ఏళ్ల మధ్యలో ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చు. దరఖాస్తులు మ్యూజియం రిసెప్షన్ కౌంటర్‌లో మే 5వరకు అందుబాటులో ఉంటాయని తెలి పారు. ఎంపికైన విద్యార్థుల వివరాలు మే 6న వెల్లడిస్తామని, రూ.1000 ఫీజుతో యోగా, డ్రాయింగ్, పెయింటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, మట్టి బొమ్మలు, కుండల తయారీ తదితర అంశాలపై శిక్షణ ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.


జవహర్ బాలభవన్‌లో..

పబ్లిక్ గార్డెన్‌లో ఉన్న జవహర్ బాలభవన్‌లో విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు భరతనాట్యం, కూచిపూడి, కథక్, శాస్త్రీయ నృత్యాలు, సంగీతం, తబల, వీణ, మృదంగం, డ్రాయింగ్, పెయింటింగ్, కరాటే, చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్‌లలో శిక్షణ ఇస్తారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జవహర్ బాలభవన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

కొత్తపేట, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఎల్‌బీనగర్ పీఎస్ పరిధిలో ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. కజ్జం కరణ్‌కుమార్‌రెడ్డి(64) మన్సూరాబాద్ వెంటకరమణ కాలనీలో భార్య గీతతో కలిసి ఉంటున్నాడు. సోమవారం ఉదయం ఆమె పొరుగింటి వాళ్లతో కలిసి చెరువు గట్టు ఆలయానికి వెళ్లి మధ్యాహ్నం వచ్చారు. తలుపులు తెరచి ఉండడంతో ఆమె ఇంట్లోకి వెళ్లి చూడగా కరణ్‌కుమార్‌రెడ్డి బెడ్రూంలో లుంగీతో ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించాడు. వెంటనే ఆమె అంబులెన్స్‌కు కాల్‌చేసి, భర్తను కామినేని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆర్థిక సమస్యలతో భర్త మృతిచెంది ఉండవచ్చని ఆమె పోలీసులకు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం


వ్యక్తి మృతదేహం

కొత్తపేట, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఎల్‌బీనగర్ పీఎస్ పరిధిలో గుర్తు తెలియని పురుషుడి (50) మృతదేహం లభ్యమైంది. ఎస్ఐ మధు కథనం ప్రకా రం.. సోమవారం ఉదయం పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు సిరీస్ రోడ్డులో పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డు పక్కన ఓ పురుషుడు పడి ఉండడం గమనించారు. పరిశీలిస్తే అతడు మృతి చెందినట్లు గుర్తించారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచారం కేసులో నిందితుడికి జైలుశిక్ష, జరిమానా

రంగారెడ్డి కోర్టులు, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): మానసిక వికలాంగురాలైన బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి పోక్సో కోర్టు న్యాయమూర్తి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 25 వేల జరిమానాతో పాటు బాధితురాలికి రూ. 10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని తీర్పు చెప్పారు. పీపీ కోమలత కథనం ప్రకారం.. మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలోని లోయపల్లిలో బుడిద బాల నరసింహ అనే వ్యక్తి ఓ బాలికను పొలంలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి సాక్ష్యాధారాలతో సహ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్షులను విచారించిన న్యాయమూర్తి హరిశ నిందితుడు బాలనరసింహకు జైలు శిక్ష, జరిమానా విధించడంతో పాటు బాధితురాలికి నష్టపరిహారం చెల్లించాలని తీర్పుచెప్పారు.